01ATP010_01ATP010.qxd 10-03-2023 PM 11:28 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 11 మార్చి 2023 పేజీలు : 04

మోహినీ అవతారంలో సమ్మోహనాస్త్రాలు గుప్పించిన శ్రీమహావిష్ణువు

మోహినీ అవతారంలో దర్శనమిచ్చిన నారసింహుడు

స్వామివారి సేవలో ఈఓ, ఛైర్మెన్

కదిరి టౌన్, మార్చి 10, ప్రభాతవార్త : ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీమహావిష్ణువు మోహినీ అవతారంలో భక్తులకుదర్శమిచ్చాడు. ఉదయం యాగశాలలో నిత్యకైంకర్యములు, మహానివేదన, మహామంగళహారతి, నైవేద్యసేవనం అనంతరం సమ్మోహన రూపు రడైన అత్యంత సుందర సుకుమార వయ్యారాలు పోతూ ఉన్న మోహిన అవతారంలో ఉన్న శ్రీహరిని పల్లకీపైవేదపండితులు, ప్రధానర్చకులు, ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణలు ఆశీనులుచేశారు. దేవదానవులు అమృతం కోసంచేసిన క్షీసాగరమధనంలో అమృత బాండం ఉద్భవించింది. ఈఅమృతంకోసం దేవతలు, అసురులు తీవ్రంగాతగువులాడి కధనానికి సిద్ధమయ్యారు. ఈ అమృతాన్ని దేవతలకు మాత్రమే దక్కేలా శ్రీహరి దేవతల పక్షాన నిలబడడానికి అఖిలాండ కోటి, ముల్లోకాలు ఎక్కడా ఎన్నడూ కనీవిని ఎరుగని సుందర సుకుమార పద్మినికార మోహన రూపంలో అత్యంత సుందర వదనంతో మోహిన అవతారాన్ని ఎత్తి అమృత బాండాన్ని చేతికి తీసుకున్నాడు. కుడిచేతిలో అమృత బాండం, ఎడమ చేతిలో సురాబాండాన్ని తీసుకుని దేవతలకు అమృతం అసరులకు సురాపానాన్ని వయ్యారాలు వొలకబోస్తూ తన అవతార విశేషాన్ని చాటి చెప్పాడని పురాణగాధలు వివరిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీవారు మోహిని అవతారంలో తిరుమాడవీధులలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి అత్యంత ఇష్టమైన అవతారంలో మోహిని అవతారం గొప్పది. ఉభయదారులుగా కీర్తిశేషులు కోటా వాసుదేవగుప్తా కుమారులు వ్యవహరించారు. అన్నదాన వితరణ శ్రీమతి సవితప్రసాద్ బెన్నేరుగట్ట వాస్తవ్యులు బెంగళూరు నగరానికి చెందిన వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమేష్; రాజారెడ్డి, రవిచంద్ర, రాజేష్, భరత్‌లు పాల్గొన్నారు.

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేదెవరు

- చతుర్ముఖ పోటీల్లో నువ్వా.. నేనా అన్న రీతిలో అభ్యర్థులు
- జోరుగా ప్రచారాలు.. వ్యూహాలు

రామచంద్రారెడ్డి

ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి

కత్తి నరసింహారెడ్డి

డాక్టర్ చామల అనిల్ ప్రసాద్‌రెడ్డి

జివి.నారాయణరెడ్డి

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పోలింగ్ సమయం రెండు మూడు రోజులే ఉండటంతో ఎన్నికలు వేడెక్కాయి. శనివారం సాయంత్రం ప్రచార ఘట్టం ముగియనుండటంతో అభ్యర్థులు వ్యూ హాలు, ప్రతి వ్యూహాల్లో ముందుకెళ్తున్నారు. అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్నది హాట్ టాపిక్‌గా మారింది. పందెపు రాయుళ్లు ఒక అడుగు ముందుకు వేసి పలానా వారు గెలుస్తారని పందెలు కూడా వేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో అధికార వైసిపి తమ అభ్యర్థిని నిలిపి గెలుపుకోసం గట్టిగా సన్నాహాలు చేస్తోంది. వైసీపీ అభ్యర్థిని ఓడించాలని టిడిపి, వామపక్షాలు తమదైన శైలిలో ప్రయత్నాలు చేస్తుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానంలో 28,143 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో అనంతపురం జిల్లాలో 5,564 మంది, శ్రీ సత్యసాయి జిల్లాలో 3345 మంది, కర్నూలు జిల్లాలో 5391 మంది, నంద్యాల జిల్లాలో 4426 మంది, వైఎస్ఆర్ జిల్లాలో 7,461 మంది, అన్నమయ్య జిల్లాలో 1958 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో అభ్యర్థుల విజయావకాశాలు ఎలా ఉంటాయన్నది ఓటర్లలో ఆసక్తి నెలకొంది. ఈ స్థానంలో 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అందులో 5 మంది అభ్యర్థులు నువ్వా నేనా అన్న రీతిలో గట్టిగా పోటీ పడుతూ.. తమ గెలుపుకు జోరుగా సన్నాహాలు చేస్తున్నారు. ముగ్గురు మధ్య బలంగాపోటీ ఉందని కొందరు, చతుర్ముఖపోటీ ఉందని కొందరు లెక్కలు వేసి అంచనాలు చెబుతున్నారు. ముఖ్యంగా పోటీ పడుతున్న వారిలో రామచంద్రారెడ్డి (వైసిపి అభ్యర్థి), ఒంటేరు శ్రీనివాసరెడ్డి (ఏపిటిఎఫ్ 257 అభ్యర్థి), కత్తి నరసింహారెడ్డి (పిడిఎఫ్ అభ్యర్థి), డా.చామల అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి అలియాజ్ రూపాయి డాక్టర్ (ఏపిటిఎఫ్ 1938 అభ్యర్థి), జివి.నారాయణరెడ్డి (హెడ్‌మాస్టర్ స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు)ల మధ్యనే ఎన్నికల ప్రధాన పోటీనెలకొంది. ఇదేసమయంలో కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు బండ్లపల్లిప్రతాప్‌రెడ్డి, మాధవరావు,రామశేషయ్య లాంటివారుకూడా జోరుగాప్రచారం నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలో ఉన్న ముఖ్యమైన అభ్యర్థుల వివరాలు పరిశీలిస్తే..

వైసిపి అభ్యర్థి రామచంద్రారెడ్డి : ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు ఉన్నాయి. వైసీపీ తరుపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీస్థానానికి బరిలోదిగారు. ప్రైవేట్‌స్కూల్స్ అసోషియేషన్ కరస్పాండెంట్లు, టీచర్స్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులను దాదాపు 9వేల మందిని ఓటర్లుగా రామచంద్రారెడ్డి చేర్పించారని, అందులో మెజార్టీ ఓట్లు తనకే వస్తాయని రామచంద్రారెడ్డి మద్దతు దారులు ఆశిస్తున్నారు. ఈయనకు పిఆర్‌టిలో రెండు సంఘాలు, వైఎస్ఆర్ టిఎఫ్, పిఇటిల అసోషియేషన్, జెఎల్ అసోషియేషన్ లాంటివి దాదాపు 33 సంఘాల ఉపాధ్యాయులు తమకు మద్దతు ఇస్తున్నారని రామచంద్రారెడ్డి చెబుతున్నారు. వైసీపీ పార్టీ సానుభూతి పరులు ఉపాధ్యాలు కూడా తమ గెలుపును కోరుకున్నందున సునాయాసంగా విజయం సాధిస్తానని రామచంద్రారెడ్డి ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది.

ఏపిటిఎఫ్ (257) అభ్యర్థిగా ఒంటేరు శ్రీనివాసరెడ్డి : ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి ఏపిటిఎఫ్ (257) తరుపున ఒంటేరు శ్రీనివాసరెడ్డి పోటీ పడుతూ తన గెలుపుకోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒంటేరు శ్రీనివాసరెడ్డి పోటీ చేసి ఘనసీయమైన ఓట్లు తెచ్చుకున్నాడు. అప్పట్లో రెండో స్థానంలో వచ్చాడు. ఆ ఎన్నికల్లో తక్కువ మెజార్టీతో ఓడిపోయాడని ఒంటేరుపై టీచర్ల సానుభూతి పని చేస్తుందని ఏపిటిఎఫ్ నాయకులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఏపిటిఎఫ్ (257) ఎమ్మెల్సీ అభ్యర్థులకు టీడీపీ బహిరంగంగా మద్దతు ప్రకటించడంతో టిడిపి సానుభూతి పరులైన ఉపాధ్యాయ ఓట్లు కూడా తమకు పడుతాయని ఆ సంఘం నాయకులు ఆశిస్తున్నారు. ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి కూడా ఎపిటిఎఫ్ 257తోపాటు పలు ఉపాధ్యాయ, అధ్యాపక మిగతా 4 లో

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)కు

మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యతా ఓటు వేసి వేయించి గెలిపించ ప్రార్థన.

ఉన్నత చదువులు ఇంగ్లాండ్‌లో... ప్రజాసేవ రాయలసీమలో...

కరోనా కష్టకాలంలో ప్రాణాన్ని ఫణంగా పెట్టి ఉపాధ్యాయులకు సేవ చేసిన సమాజ సేవకుడు, ఉన్నత విద్యావంతుడు Dr. చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి (రూపాయి డాక్టర్)ను గెలిపించుకుందాం.

ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.

టీచర్లను కన్‌ఫ్యూజ్ చేయడానికే అనిల్ అనే ఇంకొక అభ్యర్థితో నామినేషన్ వేయించిన కుట్రదారులకు బుద్ధిచెప్పండి.

సమానా బ్యాలెట్ పత్రం

క్రమ సంఖ్య	అభ్యర్థి పేరు	ప్రాధాన్యత ఓటు
1		
2		
3		
4		
5	Dr. చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి (రూపాయి డాక్టర్) Dr. Chamala Anil Venkata Prasad Reddy (Rupai Doctor)	1 నంబర్ దక్కద రాయవి
6		
7		
8		
9		
10		
NOTA		

- పేరు మందు Dr.
- పేరు తర్వాత రూపాయి డాక్టర్
- ఫోటోలో స్టెతస్కోప్
- సీరియల్ నెం. 5

ఈ 4 గుర్తులు ఉంటాయి.

పోలింగ్ తేది : 13-03-2023

ఉదయం : 8.00 గం॥ నుండి సా॥ 4.00 వరకు

అడుగు అడుగున అదే అభిమానం : యం.వి.కి పెరుగుతున్న ఆదరణ

నంద్యాలలో ఎం.వి. రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచస్తూ మాట్లాడుతున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్

అనంతపురం,మార్చి 10 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో యం.వి రామచంద్రారెడ్డికి రోజురోజుకు మద్దతు పెరుగు తోంది. అపుస్మా నేతగా 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలో దిగిన **ఎం.వి రామచంద్రారెడ్డి**కి బడి బడిలోన ఉపాధ్యాయ వర్గం స్వా గతం పలుకుతోంది. **ఎం.వి** ప్రచారానికి వస్తున్నారని తెలియగానే ప్రభుత్వ స్రై వేటు ఉపాధ్యాయ వర్గాలు **ఎం.వి**కి దన్నుగా నిలుస్తున్నాయి. పల్లె పట్నం తేడా లేకుండా ఉపాధ్యాయ వర్గాలలో **ఎం.వి.** గెలుపు తథ్యం అంటూ స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు **ఎం.వి రామచంద్రారెడ్డి**కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇన్నాళ్లు ఉద్యమ నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలయాపన తప్ప తమ సమస్యల పరిష్కారం కాదన్న చేదు నిజాన్ని గ్రహించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పెద్దలతోనూ అధికార గణంతోనూ అత్యంత సఖ్యతగా ఉండే **ఎం.వి** ని గెలిపించుకుంటే తమ సమస్యల పరిష్కారానికి మార్గం సుగుమమవుతుందని ఉపాధ్యాయ లోకం మొత్తం భావిస్తోంది.. ఇన్నాళ్లుసంఘాల ముసుగులో కొందరు నేతలు చేసిన ఆర్భాటపు ప్రకటనలతో విసుగు చెందిన ఉపాధ్యాయ వర్గాలు **ఎం.వి** వైపు మరలడానికి కారణం అవుతున్నాయి.. కరోనా కాలంలోనూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య హక్కుల పైన చేసిన పోరాట ఫలితాలు **ఎం.వి రామచంద్రారెడ్డి** విజయానికి బాటలు వేస్తున్నాయి.. యంవి రామచంద్రారెడ్డి లాంటి పోరాట పటిమ నిగర్వి కార్యదీక్షపరుడు అయిన **ఎం.వి** వైపే మగ్గుచూపడం తమ భవితకు తామే బాటలు వేసుకున్నట్లు ఉపాధ్యాయ వర్గం భావిస్తోంది. దీంతో **ఎం.వి.** విజయం ఎన్నికల ముందే ఖరారు అయినట్లుగా వైరి వర్గం నేతలే అంతర్గత సమావేశాలలో ఒప్పుకుంటునట్లు అత్యంత సన్నిహితుల సమాచారం.. నిన్న మొన్నటి వరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు రెండు మూడు యూనియన్లుగా ఉన్నప్పటికీ **ఎం.వి రామచంద్రారెడ్డి** కోసం యూనియన్లకు అతీతంగా వ్యక్తిగత అజెండాలను పక్కనపెట్టి తమ ప్రతినిధి అని యం.వి రామచంద్రారెడ్డి విజయానికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రైవేటు ఉపాధ్యాయులు కార్యరంగంలో చురుకుగా కదులుతున్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్, పండిట్ ఉపాధ్యాయ సంఘాలు , పిఈటిలు , మోడల్ స్కూల్ ఉపాధ్యాయ వర్గాలు కూడా **ఎం.వి** కి బ్రహ్మరథం పడుతున్నారు.. ప్రచారంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల మద్దతు చూస్తుంటే **ఎం.వి** గెలుపు ఖాయం అన్నటువంటి సంకేతాలు ఉపాధ్యాయ వర్గాలలో వినిపిస్తున్నాయి.. ఎన్నికల తేదీ దగ్గర పడే కొద్ది **ఎం.వి రామచంద్రారెడ్డి** శిబిరంలో విజయం ధీమా పెరుగుతూ పోతోంది.

గెలిచేది రూపాయి డాక్టరే

(డాక్టర్ చామల అనీల్ వెంకటప్రసాద్ రెడ్డి)

నంద్యాల సభలో మాట్లాడుతున్న చామల అనీల్ వెంకటప్రసాద్ రెడ్డి (రూపాయి డాక్టరు)

అనంతపురం మార్చి 10 ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో డాక్టర్ చామల అనీల్ వెంకటప్రసాద్‌రెడ్డి(రూపాయి డాక్టర్) విజయం సాధిస్తారని నంద్యాలలో ఏర్పాటుచేసిన ప్రచార సభలో పలువురు ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ కోట్లరూపాయల జీతం విలాస వంతమైన జీవితం,ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఐక్యరాజ్యసమితి, మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి లాంటి సంస్థల నుంచి అవార్డులు, బిల్‌క్లింటన్, ఇంద్రానూయి, రవూల్‌రేఫ్, ఎంఐటి డైరెక్టర్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులతో పరిచయాలు ఇవన్నీకూడా ఆయన్ని స్వదేశానికి రాకుండా ఆపలేకపోయాయన్నారు. అందరూ ఇక్కడ చదివి విదేశాలకు వెల్తుంటే ఈయన మాత్రం ఇంగ్లాడులో చదివి తనవాల్లకు ఉపయోగపడాలని,ఇక్కడికి వచ్చి రూపాయి డాక్టరుగా భరత్ సింగ్ జ్ఞాపకార్థం పేదల డాక్టరుగా మన్నన పొందారన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ ప్రయివేటు టీచర్లకు, సాధారణ ప్రజలకు వందరూపాయలకు చేయిపట్టుకొని మరీ వైద్యమే కాక గుండె ధైర్యం, మనోధైర్యం కల్పించి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగానిలిచాడన్నారు. ప్రభుత్వ టీచర్లకు జీతాలు ఒకటవ తేదీ రాకపోతే జీతాల ధర్నాలు,జీతాల దీక్షలు అంటూ నిరాహార దీక్షలు కూడా చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీచర్ల తరపున పోరాడుతున్న ధీటైన అభ్యర్థి అని అన్నారు. జీఓ 117 మీద కోర్టులో సంవత్సరం నుంచి డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం 25 వేల ప్రయివేటు టీచర్ల జీవితాలను నిలబెట్టాలని పోరాడుతున్న వ్యక్తి అని, జిఓ 24 ద్వారా మరియు 10 సంల రెన్యూవల్‌ను 3 సంలు తగ్గించి ప్రయివేటు సంస్థల నడ్డివిరుస్తుంటే ధీటుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వ్యక్తి అని అన్నారు. టీచర్లు మాత్రమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల మద్దతుతో టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల్లో డాక్టర్ చామల అనీల్ వెంకటప్రసాద్ రెడ్డి కచ్చితంగా గెలుస్తారని అన్నారు.

ఆపరేషన్ అనంత వలలో హవాలా దోపిడీ ముఠా

- భారీగా డబ్బును పక్కా ప్లాన్‌తో దోపిడి చేసిన కేరళ ముఠాను పట్టుకున్న అనంత పోలీసులు
- మధ్యప్రదేశ్ తుపాకుల ముఠా, నైజీరియన్ ముఠాలకు చెక్ పెట్టిన అనంత పోలీసుల టార్గెట్ శ్రీధరన్ ముఠాపై దృష్టి
- ఆపరేషన్ అనంతతో శ్రీధర్ ముఠాలోని నలుగురి అరెస్టు - రూ.1.89 కోట్ల నగదు స్వాధీనం - అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప వెల్లడి

స్వాధీనం చేసుకున్న డబ్బును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, అరెస్టు అయిన వారిని, స్వాధీనం చేసుకున్న నెంబర్‌ప్లేట్లను చూపుతున్న జిల్లా ఎస్పీ, పక్కన డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

అనంతపురం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త ఇటీవల కాలంలో మధ్యప్రదేశ్‌కు చెందిన తుపాకుల ముఠాలు, బెంగుళూరు రైడీషీటర్ల అరాచకాలు/అక్రమాల గుట్టు రట్టు తర్వాత నైజీరియన్ డ్రగ్స్ ముఠా ఆగడాలు పసిగట్టాక నటోరియస్ శ్రీధరన్ గ్యాంగుపై ఆపరేషన్ అనంత చేపట్టి చాకచక్యంగా హవాలా సొమ్మును దోపిడి చేసిన కేరళ ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి నుంచి రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, 5 మొబైల్స్, 13 నెంబరు ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఎ స్పీ డాక్టర్ కె.పక్కీరప్ప వెల్లడించారు.

అరెస్టు చేసిన ముఠా సభ్యుల వివరాలు : కొలపురంబిల్ నిషాద్ (40) ఆలువ వెస్ట్ గ్రామం, ఎర్నాకులం జిల్లా, కేరళ రాష్ట్రం, జాక్సన్ ఫిలిప్ (29) చెంగానచేరి కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రం, కన్నన్ రియాగు (25) వేలం కులంగర, హరిపాడు పోస్టు, అలప్పుజా జిల్లా కేరళ రాష్ట్రం, ఒతవాత్ షమీమ్(38) కేజాల్‌పోస్టు, వడకర గ్రామం కాలికట్ జిల్లా కేరళ రాష్ట్రం. హవలా దోపిడిలో పేరు మోసిన కేరళ శ్రీధరన్ ఆధ్వర్యంలోపలు గ్యాంగులు ఈ తరహా దోపిడిలు చేస్తున్నట్లు అనంతపురం పోలీసులకు సమాచారం, కేరళ శ్రీధరన్ ముఠా సభ్యులను పట్టుకోవడంలో అనంత పోలీసులు సేవలు శ్లాఘనీయం, 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వందలాది సిసి కెమెరాలను పరిశీలించిన అనంత పోలీసులు 40 టోల్ గేట్ల నుంచి వేలాది హవాలా నెంబర్ ప్లేట్లు, వాహనాల రాకపోకలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. 5 రాష్ట్రాలలో 25 పోలీసు బృందాలు సంచరించి సమాచారం రాబట్టిన అనంత పోలీసులు జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా ఎస్పీ డాపక్కీరప్ప కాగినెల్లి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివాసులు, ఎస్.మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో 100 మందికిపైగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాప్తాడు పోలీసు స్టేషణ్ పరిధిలో గత నెల 23న జరిగిన దారి దోపిడి ఈ ముఠానే పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. హవాలా సొమ్ము ఇంకా రికవరీ కావాల్సి ఉంది. (సిఆర్ నెం.49/2023 యు/ఎస్ 363, 395 ఐపిసి అండ్ సిఆర్ నెం.58/2023 యు/ఎస్ 395 ఐపిసి ఆఫ్ రాప్తాడు పిఎస్) హవాలా దోపిడి ముఠాల నేతలను అరెస్టు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కేరళ శ్రీధర్ ముఠా ఆగడాలపై మరింత నిఘా పెట్టి ఆపరేషన్ కొనసాగింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హవాలా సొమ్మును కార్ (కెఎ 02 ఎంపి 6658)లో తరలిస్తున్న భరత్, రామచంద్రలను అదుపులోకి తీసుకుని హవాలా సొమ్ము మూలాల గురించి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హవాలా డబ్బు దోపిడిల ఘటనల్లో పేరు మోసిన నటోరియన్ కేరళ శ్రీధర్ ముఠా సభ్యులను పట్టుకుని భారీగా రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, తదితరాలు స్వాధీనం చేసుకున్న అనంత పోలీసులను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ఆపరేషన్‌లో పోలీసులకు సహకరించిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ప్రస్తుతం రికవరీ చేసిన ఈ హవాలా డబ్బును తదుపరి చర్యల్లో భాగంగా ఇనఖం ట్యాక్స్ శాఖకు పంపనున్నాట్లు తెలిపారు.

పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డులు : అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సిఐ మోహన్, అనంతపురం నాల్గవ పట్టణం సిఐ జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం సిఐ టౌన్ తేజోమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, అనంతపురం మూడవ పట్టణం కత్తి శ్రీనివాసులు, పామిడి సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డిలకు రివార్డులను ప్రకటించారు.

సబ్ ఇన్స్‌పెక్టర్లు : రాప్తాడు ఆంజినేయులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం వన్‌టౌన్ఎస్ఐ జయపాల్‌రెడ్డి, అనంతపురం రూరల్ ఎస్సై నభిరసూల్, అనంతపురం 3 టౌన్ ఎస్ఐ వలి బాషా, కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్, శెట్టూరు ఎస్సై యువరాజ్, కణేకల్లు ఎస్సై దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శివ, ముదిగుబ్బ ఎస్సై హేమంత్‌కుమార్, బత్తలపల్లి ఎస్సై వెంకట శ్రీహర్షవర్ధన్, పెద్దవడుగూరు ఎస్సై ఎం.రాజశేఖర్‌రెడ్డి, గుత్తి ఎస్సై వెంకటరామిరెడ్డి, ఆత్మకూరు ఎస్సై రంగడు యాదవ్, స్పెషల్ పార్టీ, టెక్నికల్ విభాగం బృంద సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించండి

- ఈ ఎన్నికలు జగన్ పతనానికి నాంది కావాలి - మనల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఏ ఒక్కరినీ వదలం - టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు వెల్లడి

మాట్లాడుతున్న అచ్చెంనాయుడు , హాజరైన టిడిపి కార్యకర్తలు

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో తెలుగుదేశంపార్టీలో చాలావిబేధాలుఉండొచ్చు. సీట్ల విషయంలో గొడవలు ఉండొచ్చుకానీ.. అవన్నీ పక్కనపెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేయాలని టిడిపి రాష్ట్రఅధ్యక్షులు అచ్చెంనాయుడు పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. అనం తపురంలోని బల్లా ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్ని కలపై టీడీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నాయుడు వచ్చారు. అన్ని నియోజకవర్గాల నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధజంచడం చాలా అవసరమని, ఇది సీఎం జగన్‌పతనానికి నాంది అవుతుందని ఈసందర్భంగా అచ్చెంన్నాయుడుఅన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డదారుల్లో వెళ్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపుచంద్రబాబు ఎన్నికల ముందు ఒకలా.. ఎన్నికల య్యాక ఒకలా మాట్లాడుతారని, అయితే ఈ సారి అలా ఉండదన్నారు. ఇప్పుడు మనల్ని ఇబ్బందులు పెట్టిన వారిని ఏ ఒక్కరినీ వదిలేదిలే దని, మీ ప్రాంతా ల్లో వెరెవెరు ఇబ్బందులు పెట్టారో వారి లిస్ట్ తయారు చేయాలని, మనం అధికా రంలోకి వచ్చాక వారికి వడ్డీతో సహా చెల్లిస్తామంటూ వ్యాఖ్యానించారు. టిడిపి జిల్లా అధ్య క్షులు కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో పాటు వివిధ నియోజకవర్గాల నాయ కులు వై.ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, హనుమంతరాయ చౌదరి, ఉమా మహేశ్వరనాయుడు, జెసి అస్మిత్‌రెడ్డి, శ్రీధర్ చౌదరి, ఆలం నరసనాయుడు, రామలింగారెడ్డి, స్వరూప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించండి

- ఎమ్మెల్సీ ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో ఎమ్మెల్సీ ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్లు స్వాతంత్ర్యంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక జడ్పి కార్యాలయంలోని డిపిఆర్సి భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక

02ATP27_02ATP27.qxd 10-03-2023 PM 10:43 Page 1

కన్నులపండుగగా శ్రీ తిప్పేరుద్రస్వామి రథోత్సవం

తిప్పేరుద్రస్వామి, స్వామివారి రథోత్సవం

బ్రహ్మసముద్రం మార్చి 10 ప్రభాతవార్త, : మండలంలోని ఎరడికెరలో శ్రీ తిప్పేరుద్రస్వామి రథోత్సవంను కన్నులపండుగగా నార్వహించారు. కలియుగదైవం అయినటువంటి శ్రీ తిప్పేరుద్రస్వామి రతోత్సవం ప్రతి సంవత్సరం పాల్గుణమాసం తదియ చిత్తానక్షత్రం నాడు ప్రతిసంవత్సరం జరిగే జాతర మహోత్సవంకు కర్నాటకాలోని వలుగ్రామాలనుండి బక్తులువచ్చి స్వామివారిని దర్శించుకొని కోరిన కోర్కెలు తీర్చేకొంగుబంగారంగా శ్రీ తిప్పేరుద్రస్వామిని ప్రజలు కోలుస్తారు. కర్నాటకాలోని నాయకనహట్టి తిప్పేరుద్రస్వామి రథోత్సవం జరిగిన అనంతరం గ్రామ పెద్దలు పూజారులు ప్రజల సమక్షంలో ఎరడికెరలో శ్రీ తిప్పేరుద్రస్వామికి ప్రత్యేక పూజలతో స్వామివారి విగ్రహాన్ని పూలపల్లకిలో ఊరేగించి రతోత్సవంను జరుపుతారు స్వామివారికి ప్రత్యేక అలంకరణలో భాగంగా పడమటి కోడిపల్లి ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సారి స్వామివారికి రెండు గజమాలలు సమర్పించి భక్తిని చాటుకోన్నారు .

బిజేపి పట్టబద్రుల ఎంయల్‌సి అభ్యర్థిని గెలిపించండి బంగారు మల్లారెడ్డి



ప్రచారంచేస్తున్న బీజేపి నాయకులు

బ్రహ్మసముద్రం మార్చి 10 ప్రభాతవార్త, : పశ్చిమ రాయలసీమ బిజేపి పట్టబద్రుల ఎంయల్‌సి అభ్యర్థి శ్రీ రాఘవేంద్ర నగరూరు (కర్నూలు)కు మద్దతుగా శుక్రవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో బిజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడీఓ కార్యాలయం, కేజిబీపి, గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, సచివాలయం పలువురు పట్టబద్రులదగ్గరకు వెళ్ళి బిజేపి ఎంయల్‌సి అభ్యర్తికి మెదటి ప్రదాన ఓటువేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బిజేపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఎంయల్‌సి అభ్యర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండు కరేగౌడ, రాందాస్, పాలాక్షి, అంజినేయులు, గంగాధర తదితరులు పాల్గొన్నారు

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి

- రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి

కణేకల్లు, మార్చి 10 ప్రభాతవార్త : వైసీపీ బలపరుస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యరి ్థ రామచంద్రారెడ్డి గెలించాలన్న సంకల్పంతో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు రాయదుర్గం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, వైసీపీ శ్రేణులు మండలంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కళేకుర్తి గ్రామం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సచివాలయాలకు అలాగే ఓటు హక్కు కలిగిన పట్టభద్రులను ఉపాధ్యాయులను కలిసి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లనుఅభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను శ్రీకారం చుట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు నేరుగా చేరువ చేయడానికి కృషి చేశారన్నారు. కావునా వైసీపీ ప్రభుత్వానికి మద్దతు నిచ్చి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలను గెలిపించండి

- కణేకల్లులో వైసీపీ శ్రేణులు విస్తృత ప్రచారం

మాల్యం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు

కణేకల్లు, మార్చి 10 ప్రభాతవార్త : ఈనెల 13న జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కణేకల్లు మండల వైసీపీ నాయకులు వైసీపీ ఎమ్మెల్సీ అభ ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కణేకల్లు మండలం మాల్యం గ్రామంలో వైసీపీ ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, గినిగిరా నాగిరెడ్డి, హనుమాపురం పై నేటి తిమ్మప్ప, తిమ్మసముద్రం కేశవరెడ్డి, ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, గంగలాపురం ముత్తఉ హనుమంతరావు, కాంత్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అంపన్నగౌడ్, వడ్డే మహంద్ర, మర్రే గౌడ్, ప్రింటింగ్ ప్రెస్ యజమాని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి వైసీపీ బలపరుస్తున్న ఎమె ్మలీ ్స అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్ ఎమె ్మల్సీ అభ్యరి ్థ రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పురాతన ఆలయానికి నూతన శోభ

నూతనంగా నిర్మించిన మెట్లు

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త : మండలంలోని చోళసముద్రం గ్రామంలో వెలసిన పురాతన శ్రీచౌడేశ్వరిదేవస్థానం లో ప్రస్తుతం అభివృద్ధి పనుల్లో భాగంగా గుడి ముందు ఆగ్నేయంలో 70 అడుగుల పొడవు మెట్లను ఎన్ఆర్ఐ కేశవమూర్తి 1.5 లక్షలతో నిరి ్మంచారు. ఈ కట్టడం దేవాలయంలో జరుగుతున్న కార్యక్రమాలను వీక్షించుటకు భక్తులకు పలు విధాలుగా ఉపయోగాత్మకంగా వుంటాయని వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి, రంగనాయకులు, గ్రామ ప్రజలు దాత కేశవమూర్తిని అభినందించారు.

పథకాలపై అవగాహన పెంచండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ

హిందూపురం, మార్చి 10 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సబ్సిడీ పథకాలపై రైతులకు అవగాహన పెంచాలని అగ్రికల్చర్ ఎడిఎ అల్తాఫ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిరి కల్చర్ శిక్షణా కేంద్రంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సిహెచ్‌సి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా రైతు భరోసా కేంద్రం సహాయకులు రైతులకు వివరించాలన్నారు. అదేవిధంగా ఆర్‌బికెల్లో ఎప్పుడు ఎరువులు అందుబాటులో వుండాలన్నారు. ఆర్‌బికె కేంద్రానికి వచ్చిన రైతులకు సిబ్బంది అందుబాటులోవుండి సేవలుఅందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం ధ్వంసం

మద్యం ధ్వంసం చేస్తున్న పోలీసులు

హిందూపురం టౌన్, మార్చి 10 ప్రభాతవార్త : అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన మద్యాన్ని శుక్రవారం హిందూపురం రూరల్ పోలీసులు ధ్వంసం చేశారు. 35 కేసుల్లో పట్టుబడిన 15,102 మద్యం ప్యాకెట్లను రూరల్ సిఐ కృష్ణారెడ్డి, సెబ్ సిఐ స్వర్ణలత ఆధ్వర్యంలో ఎస్‌డిజిఎస్ కళాశాల సమీపంలో ధ్వంసం చేశారు.

ఎస్‌డిజిఎస్ విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, మార్చి 10 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్‌డిజిఎన్‌లో బిబిఎ చదువుతున్న భావన అనే విద్యార్థిని జాతీయసమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల కమిటీ సభ్యులు తెలిపారు. దీంతో ఈ నెల 15వతేదీ నుండి బెంగుళూరులో జరిగే సమైక్యత శిబిరంలో విద్యార్థిని భావన పాల్గొననున్నారు. జాతీయ సమైక్యతకు ఎంపికైన భావనను కళాశాల కమిటీ ప్రెసిడెంట్ చంద్రమోహన్, బైసాని రాంప్రసాద్, కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రాజన్న, ఫనీంద్ర, అశ్వత్థనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణపై సమీక్ష

మాట్లాడుతున్న డాక్టర్

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై ఎంపిడిఓ నరసింహనాయుడు అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర ్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటచిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఏడాది 14ఏళ్లలోపు చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మైదాతో తయారు చేసిన ఆహారంతో పాటు జింక్‌ఫుడ్స్ ఇవ్వడం వల్ల నులిపురుగులు ఉత్పన్నమవుతాయన్నారు. దీంతో పిల్లల్లో అరిగించే శక్తి కోల్పోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఎదుగుదల తగ్గుతుందన్నారు. దీంతో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్, ఎంఇఓ నాగరాజునాయక్, సిహెచ్ఓ హుస్సేన్, ఎంపిహెచ్ఇఓ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయమ్మ, వైద్య, ఆరోగ్య సిబ ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించాలని విస్తృత ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, మార్చి 10 ప్రభాతవార్త : మండల కేంద్ర మైన లేపాక్షిలో శుక్రవారం మండ ల కన్వీనర్ జయ ప్ప ఆధ్వర్యంలో పశ్చిమరాయల సీమ పట్టభద్రుల తేదేపా ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఎస్‌సి కాలనీ, సచివాలయం, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో టిడిపి బలపరిచిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టభద్రుల ఇళ్ల వద్దకు వెళ్లి ఓటర్లను కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, బిసి సెల్ రవి, రైతు సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు అంగడి అంజినప్ప, మారేష్, అన్నప్ప యూనిట్ ఇన్‌చార్జ్ మంజు, సిటి ఆంజనేయులు, బుల్లెట్ రవి, నరసింహమూర్తి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల భవనాల నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజ చేస్తున్న దృశ్యం

గుడిబండ, మార్చి 10 ప్రభాతవార్త : మండలంలోని మందలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి సంస్త వారు కోటి 24 లక్షల రూపాయలతో ఆరు భవనాలు నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సర్పంచు అశ్వత్ చేతుల మీదుగా భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ క్రమంలో సర్పంచు మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థ మా గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇంత పెద్ద మొత్తంతో భూమి పూజ చేయడం నిజంగా గర్వకారణమని తెలిపారు. ఆర్డిటి సంస్థ వారు కాంట్రిబ్యూషన్‌ను కోరగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సహకారంతో 11 లక్షల రూపాయలను ఆర్డిటి సంస్థకు క ట్టడం జరిగిందని, ఈ భవన నిర్మాణానికి గతంలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన మంజువాణి సహకారం ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, రీజనల్ ఇంజినీర్ రంగనాయకులు, ఆర్డిటి ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాంప్రసాద్, ఆర్డిటి సిఓ తిప్పేస్వామి, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, మందలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, స్థానిక నాయకులు శ్రీరంగ స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్, చిక్కన్న, మారేగౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోండి

పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

బత్తలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త : రైతులు తమ పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి గురునాథరెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పత్యాపురం, పత్యాపురం తాండా గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పశువుల సంరక్షణపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. గాలికుంటు వ్యాధి సోకిన పాడిపశువులకు పొదుగు ఎండిపోయి, పాల దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు తమ పశువులకు అనారోగ్యం చేసిన వెంటనే పశువైద్యాధికారిని సంప్రదించాలన్నారు.. అనంతరం 212 పశువులకు గాలికుంటు నివారణా టీకాలు వేశారు.

పార్టీలు చూడకుండా పథకాలు అమలుచేశాం

ప్రభుత్వం నుండి పొందిన లబ్ధిని వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి

బత్తలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త : రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి పార్టీల కతీతం గా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందిం చారని ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడి అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లబోయినపల్లి గ్రామంలో గుడ్‌మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామం లోని వీధులన్ని తిరిగి అర్హులు పొందిన పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలనను ముఖ్య మంత్రి అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 90శాతంపైగా హమీలు నెరవేర్చిన ఘణత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అటువంటి ముఖ్యమంత్రి ని మరోసారి గెలిపించుకునేందుకు ప్రజలు సహకరించాలన్నారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఆయనకు ఘణస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ గోళ్లపల్లి రామక్రిష్ణారెడ్డి, నరసింహారెడ్డి, మండల కన్వీనర్ బయరెడ్డి, సచివాలయ కన్వీనరు జయరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉరవకొండకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

-ఎమ్మెల్సీ ఎన్నికలపై జరుగనున్న పార్టీ సమీక్షా సమావేశం

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ శనివారం ఉరవకొండకు వస్తున్నారని ఆ పార్టీ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున తెలిపారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 13న జరుగనున్న ఎన్నికలపై ఆయన స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఆయనతో పార్టీ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, తాలుకా ఇంచార్జ్ బి.కేశవరెడ్డి సమీక్షలో పాల్గొంటారని ఆయన వివరించారు.

ఇంద్రావతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

-ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాకెట్ల పీహెచ్‌సీ సీవో భగవాన్‌దాస్

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామంలో శుక్రవారం ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక కమ్యూనిటీ భవనంలో జరిగిన కార్యక్రమానికి సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మి అధ్యక్షత వహించగా రాకెట్ల పీహెచ్‌సీ సీవో భగవాన్‌దాస్ హాజరై మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అన్న అంశాలను వివరించారు. అనేక సమస్యలకు మూలం నిరక్షరాస్యతేనని ప్రతి ఒక్కరూ అక్షర జ్ఞానం కలిగివుండాలని ఆడపిల్లల చదువు అవనికి వెలుగని మరువరాదన్నారు. ఆర్డీటీ సీవో లక్ష్మి మాట్లాడుతూ ఆడ, మగ అందరూ సమానమేనని వివక్ష విడనాడి ఆడపిల్లలను బాగా చదివించాలని కోరారు. బాల్య వివాహాలు చేయవద్దని అవి ఎన్నో దుష్ప్రరిణామాలకు కారణమవుతాయని చట్టరిత్యా కూడా నేరమన్నారు. మహిళల రక్షణకు అమలులోవున్న చట్టాలపై అవగాహన కలిగి వుండాలని సూచించారు.

నేషనల్ మజ్దూర్ యూనిటీ ఆసోసియేషన్ డిపో బాధ్యుల నియామకం

-అధ్యక్షులుగా యం.ఎర్రిస్వామి, కార్యదర్శిగా యం.నారాయణస్వామి

డిపో అధ్యక్షుడు యం.ఎర్రిస్వామి

కార్యదర్శి యం.నారాయణస్వామి

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త : ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయుఏ) ఉరవకొండ డిపో అధ్యక్షులుగా కండక్టర్ యం. ఎర్రిస్వామి, కార్యదర్శిగా డ్రైవర్ యం.నారాయణస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.రమణరెడ్డి, వై.శ్రీనివాసరావు ఉత్తర్వులు వెలువరించారు. ఈక్రమంలోనే శుక్రవారం అసోసియేషన్ రీజినల్ కన్వీనర్ యం.ముద్దుపాటి లక్ష్మినారాయణ ఉరవకొండలో స్థానిక డిపో మేనేజర్ బాలాజీ దయాల్, సిబ్బంది, కార్మికులకు అసోసియేషన్ డిపో బాధ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా యం.ఎర్రిస్వామి, యం.నారాయణస్వామి మాట్లాడుతూ తమపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ తోటి కార్మికుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చిలమత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని టేకులోడు మహాత్మాజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కరుణజ్యోతి తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులను ప్రవేశపరీక్షల ద్వారా ఎంపికైన వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. మొత్తం 80 సీట్లు వున్నాయని దరఖాస్తులను ఏప్రిల్ 4వతేదీలోపు అన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 3,4 తరగతులు చదివిన వారై వుండాలని విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల ఏడాది ఆదాయం లక్ష రూపాయలు మించరాదన్నారు. మరిన్ని వివరాలకు 9618782050కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడిని కలిసి ఉరవకొండ నాయకులు

-అనంతపురంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షకు హాజరు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడుతో ఉరవకొండ టీడీపీ నాయకులు

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడును ఉరవకొండ టీడీపీ నాయకులు కలిసారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ బలపరుస్తున్న అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిను గెలిపించుకోవడం కోసం జిల్లా కేంద్రం అనంతరంలోని బల్లా కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం సమీక్షా సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉరవకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మండల కన్వీనర్ ఎన్.వియజభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, నాయకులు యేళ్ల తిమ్మప్ప, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, వజ్రకరూరుకు చెందిన డాక్టర్ నాగభూషణ వారిని కలిసి ఉరవకొండ ప్రాంతంలో ప్రచారం, స్పందన తదితర అంశాలను రాష్ట్ర అధ్యక్షునికి వివరించారు.

14న పిల్లలందరికీ అల్బెండోల్ మాత్రలు వేయండి

-ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు మాత్రల పంపిణీ

ప్రైవేటు స్కూళ్ల నిర్వాహకులకు అల్బెండజోల్ మాత్రలు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త : ఏడాది నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లల్లో నులిపురుగుల నివారణకు ఈనెల 14న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంరోజు తప్పక అల్బెండజోల్ మాత్రలు వేయాలని మండల అభి వృద్ధి అధికారి చంద్ర మౌళి, మండల విద్యాధికారి ఈశ్వరప్ప సూచించా రు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో శుక్రవారం ఉరవకొండ సీహెచ్‌సీ, రాకెట్ల, పి.కౌకుంట్ల పీహెచ్‌సీల వైద్యులు డాక్టర్ వినీత, డాక్టర్ వెంకటేష్‌నాయక్, డాక్టర్ చందనల ఆధ్వర్యంలో మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు అల్బెండజోల్ 400ఎంజీ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగుల నుండి రక్షణకు చేతివేలి గోళ్ళను చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పుడూ శుభ్రమైన నీటిని త్రాగాలని, ఆహారాన్ని ఎప్పుడు కప్పి ఉంచాలని, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగాలని, ఏదైనా తిన్న తరువాత, మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బయట తిరిగేటప్పుడు బూట్లు, చెప్పులు ధరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయరాదని, ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని సూచించారు. కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనతవల్ల నీరసంగా ఉంటారని, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని వివరించారు.

ఆక్రమణలపై కొరడా

- నిబంధనలను అతిక్రమించిన నిర్మాణాలను కూల్చివేస్తాం - కమిషనర్

ఎక్సవేటర్‌తో మెట్లను కూల్చివేస్తున్న దృశ్యం

కూల్చివేతను పర్యవేక్షిస్తున్న కమిషనర్

పెనుకొండ, మార్చి 10 ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధం గా లోడ్డను ఆక్రమించి నిర్మిస్తున్న భవనాన్ని గనర పంచాయితీ అధికారులు కూల్చి వేసిన ఘనట పెనుకొండలో శుక్రవారం చోటు చేసుకుంది. పెనుకొండ నగర పంచాయితీ పరిధిలో రావాంజినేయులు అనే వ్యక్తి లోడ్డను దురాక్రమణ చేసి నిర్మిస్తున్న నీళ్ల సంపు, మెట్లను నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్, టౌన్‌ప్లానింగ్ అధికారి మంజులమ్మల పర్యవేక్షణలో ఎక్స్సెటర్‌తో కూల్చివేశారు. నిబంధనలను అతిక్రమించి భవన నిర్మాణంచేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. పట్టనంలో అనుమతి లేకుండా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని ఆయన పేర్కొన్నారు. నగర పంచాయితీ పర

ఎస్కేయూలో గణితశాస్త్రంలో పరిశోధన విద్యార్థి మరణించడం చాలా బాధాకరం

- అతని కుటుంబానికి న్యాయం చేయాలి - ప్రభుత్వం తక్షణమే విశ్వవిద్యాలయంలో పరిశోధన చేస్తున్నటువంటి ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి - విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి - ఎఐఎస్ఎ నాయకులు

ఎస్కేయూ, మార్చి 10 ప్రభాతవార్త

ఎస్కేయూలో గణితశాస్త్రంలో పరిశోధన విద్యార్థి మరణించడం చాలా బాధాకరమని, అతని కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వం తక్షణమే విశ్వ విద్యాలయంలో పరిశోధన చేస్తున్నటువంటి ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్‌లు ఇవ్వాలి- విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎఐఎస్ఎ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వారు నిరసన తెలియజేసి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం లో గత కొన్ని రోజుల కిందట పరిశోధన విద్యార్థుల వసతి గృహపై బాగాన గణిత శాస్త్రంలో పరిశోధన చేస్తున్నటువంటి ఆంజినేయులు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అక్కడే ఉన్న కొంత మంది విద్యార్థులు ఆ విద్యార్థిని ఆసుపత్రికి తరలించడం జరిగింది. వైద్య అందిస్తున్న సమ యంలోనే గురువారం రాత్రి ఆ విద్యార్థి మరణించడం జరిగింది. ఈ విష యం విశ్వవిద్యాలయంలో విషాదాన్ని నింపడం జరిగింది. ఈ సందర్భ ంగా ఎస్కేయూ వారు సంతాప సభను ఏర్పాటు చేసి ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్య క్షులు వేమన మాట్లాడుతూ.. పరిశోధన విద్యార్థి మరణించడం చాలా బాధాకర మని ఆ విద్యార్థి కొన్ని రోజుల నుంచి విశ్వ విద్యాలయంలో అనేక సమస్య లను ఎదుర్కొని చివరకు ఇలా చేసుకోవడం అనేది చాలా దురదృష్ట కరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, పుల్లలరేవు మంజునాథ్, పరిశోధన విద్యార్థులు రామకృష్ణ, యనమల ప్రసాద్, ముని, పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సంతాపం తెలియజేస్తున్న దృశ్యం

రాష్ట్రాన్ని డ్రగ్‌ఫ్రీగా చేయడమే లక్ష్యం

- గంజాయి ముద్దాయిలకు శిక్ష ఖరారు - ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తి, మార్చి 10, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ స్పష్టం చేశారు. జిల్లాల్లోని తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో నమోదు అయిన క్రైం నెంబర్ 134/2017 అండర్ సెక్షన్ 20(1) ఎన్‌డిపిఎస్ యాక్ట్ తనకల్లు పోలీస్ స్టేషన్ కేసులో 7గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 8 కెజిల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో అనంతపురం మొదటి ఎడిజె కోర్టు 6 ముద్దాయిలలైన మల్లెల భాగ్యమ్మ, పఠాన్ రహంతుల్లా, ఆవుల లక్ష్మిదేవి, కె.సి.నారాయణస్వామి, మల్లెల రమేష్, మల్లెల శ్రీనివాసులులకు ఒక సంవత్సరం జైలు శిక్ష, ప్రతి ఒక్క ముద్దాయికి రూ.10,000 జరిమాన విధిస్తూ ఈ రోజు తీర్పు ఇచ్చినట్లు ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి రవాణ, వినియోగంపై నిరంతరం నిఘా ఉంటుందని, ఎవరైనా గంజాయి స్వీకరించాన లేదా రవాణా చేసినా వారిపై పిడి యాక్టునమోదు చేసి జిల్లా బహిష్కరణలాంటి కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమన్నారు. కావున ప్రజలు, విద్యార్థులు అందరూ కూడా ఈ మాదకద్రవ్యాలు, గంజాయి సేవించడం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని కావున ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కేసులో ముద్దాయిలకు శిక్షపడేలా కృషి చేసిన సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ హారూన్ బాషా, మన్సూరుద్దీన్ హెచ్‌సి -1700, స్పెషల్ పిపిజి. లక్ష్మినారాయణ రెడ్డిలను జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్‌లు అభినందించారు.

ఏ పని అయినా మనసు పెట్టి చేయండి

కేజీబీవీ ఎస్‌వోలకు డీపీసీ,ఏపీసీ యం.సాయిరాం సూచన

అనంతపురం న్యూటౌన్, మార్చి10 ప్రభాతవార్త

మనం చేసే ఏ పని అయినా మనసు పెట్టి చేస్తేనే విజయం సాధించ గలమని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ,సమగ్రశిక్ష డిపిసి, ఏపిసి యం.సాయిరాం పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు రాప్తాడు కేజీబీవీలో అనంతపురం జిల్లాలోని కేజీబీవీ ఎస్‌వోలతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి డీఈవో, సమగ్రశిక్ష డీపీసీ, ఏపీసీ యం.సాయిరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...ఇటీవల డి.హిరే హాల్ కేజీబీవీలో అగ్నిప్రమాదం జరిగిం దని, అలాంటి ఘటనలు మరెక్కడ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నా రు. కేజీబీవీ ల్లో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. బైజూస్ ట్యాబులను విద్యార్థులు, టీచర్లు వినియోగి స్తున్నా రా? లేదా? అని ఎస్‌వోలు నిత్యం పర్యవేక్షించాలని, ఏదైనా టెక్నికల్ సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు అంతా ఉత్తీర్ణత సాధించడా నికి అమలు చేస్తున్న అనంత సంకల్పం కార్యక్రమాన్ని పక్కగా అమలు చేయాలని ఆదేశించారు. మీరు అంతా కాంట్రాక్టు ఉద్యోగులు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోని పని చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మీ కాంట్రాక్టు అగ్రిమెంట్‌లో ఉన్న నిబంధనల ప్రకారంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. కేజీబీవీల్లో ఏమి జరిగినా ఎస్‌వోలదే బాధ్యతన్నారు. విద్యార్థుల వర్క్, నోట్ బుక్‌లను ఎప్పటికప్పుడు కరెక్షన్ చేయాలని, తప్పులు ఉంటే సరిదిద్దడానికి టీచర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎడాది పదో తరగతి పరీక్షల ఫలితా ల్లో అనంతపురం జిల్లా వెనుక బడిందని, ఈసారి అయిన వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆర్వో వాటర్ ప్లాంట్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రతి విషయంలోనూ ముందు జాగ్రత్త ఉండాలన్నారు. మన దగ్గర చదువుతున్నది పేద పిల్లలే అన్న విషయాన్ని గుర్తుపెట్టు కోని మన విధులను మనం వంద శాతం నిక్కచ్చిగా నిర్వర్తిం చాలని ఆదేశించారు. ప్రతి కేజీబీవీలో సిసి కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వంట చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పరిసర ప్రాం తాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం ఏమైనా మీకు సమస్యలున్నాయా అని ఎస్‌వోలను అడగ గా.. ..కేజీబీవీలకు మొయిం టినెన్స్ బిల్లులు రెండు నెలలుగా రాలేదని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన బిల్లులు రాలేదని, ఇంటర్ విద్యార్థులు తాము స్వయంగా చెల్లించిన ఫీజు డబ్బులు రాలేదని, పరీక్షలు రాయడానికి టెన్త్, ఇంటర్ విద్యా ర్థులను పరీక్షా కేంద్రం వద్దకు తీసుకెళ్ళడానికి, తిరిగి తీసుకురావడానికి ట్రాన్స్‌పోర్టు బిల్లులు రాలేదని, తదితర సమస్యలను డీఈవో,డిపిసి ఏపిసి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమస్యను అన్ని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత జిల్లాకు నూతనంగా వచ్చిన సందర్భంగా డీఈవో, డిపిసి, ఏపిసి కి ఎస్‌వోలు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో హరిక్రిష్ణ, ఏపీవో నారాయ ణస్వామి, అసిస్టెంట్ సెక్టోరియల్స్ చంద్రమోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, తిప్పేస్వామి, రెబెకా, ఎస్‌వోలు పాల్గొన్నారు.

రాప్తాడు కేజీబీవీ తనిఖీ : డీఈవో, సమగ్రశిక్ష డిపిసి, ఏపిసి యం.సాయిరాం శుక్రవారం మధ్యాహ్నం రాప్తాడు కేజీబీవీని తనిఖీ చేశారు. అక్కడ తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీశారు. అలాగే వంట గదికి వెళ్ళి అక్కడ అన్నం తింటున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి భోజనం బాగుందా? లేదా? అని అడగగా. ..బాగుందని సమాధానం ఇచ్చారు. అలాగే భోజన నాణ్యతను పరిశీలించారు. వంట గదిని కూడా పరిశీలి ంచి అక్కడ నిల్వ ఉన్న కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఎస్‌వో ముత్యాలమ్మను అభినం దించారు.

మాట్లాడుతున్న డీఈవో, డీపీసీ, ఏపీసీ యం.సాయిరాం

సమావేశానికి హాజరైన ఎస్‌వోలు

అచ్చెన్నాయుడుకు స్వాగతం పలికిన డేగల

శింగనమల,

మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడుని శింగన మల నియోజకవర్గం కల్లూరు దగ్గర శుక్రవారం అనంతపురం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం ఎస్.రాజు, టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, అనంత పురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు పూల బొకే, శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొ న్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, దాల్ వీరనారాయణ, తరిమెల చిరంజీవి, ఎరిస్వామి, శ్రీనివాస్ నాయక్, సుదర్శన్‌నాయక్, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుకి స్వాగతం పలుకుతున్న డేగల కృష్ణమూర్తి

ప్రతి మహిళా ఒక శక్తిగా ఎదగాలి

రాప్తాడు, మార్చి 10 ప్రభాతవార్త

ప్రతి మహిళా ఒక శక్తిగా ఎదగాలని ఆర్డిటి సంస్థ సిడిసి అధ్యక్షుడు కె.విజ యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం రాప్తాడు మండల పరిధిలోని జి.కొత్త పల్లి గ్రామ పంచాయితీలో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. గ్రామంలోని మహిళలు, మహాలక్ష్మి, జ్యోతి, ఇందిర మహిళా సంఘాల సభ్యులు కలిసి ఆర్‌డిటి సం స్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్‌చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ ఏసి స్వీట్లు పంపిణీ చేశారు. అందరికీ మహి ళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. బాల్య వివాహాలు అరికట్టాలి, ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో టీచర్ వేణు సిద్దమ్మ, విజయలక్ష్మి, ప్రణవి, నాగే ంద్రమ్మ, జ్యోతి గాయత్రి, పుల్లమ్మ, నరసమ్మ, నాగలక్ష్మి, లక్ష్మిదేవి, సుజాత, లత, అపర్ణ, ఉమాదేవి, ముత్యా లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రముఖ వి-కేర్ క్లీనిక్ సంస్థకు 12 మంది విద్యార్థులు ఎంపిక

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక బాలాజీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రముఖ వి-కేర్ క్లీనిక్ సం స్థ ఆధ్వర్యంలో 27 మంది విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వ హిం చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె కిషోర్ మాట్లాడుతూ.. బాలాజీ ఫార్మసీ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధి స్తున్నారని దీనికి కారణం రెండవ సంవతసర్ం నుంచే క్యాంపస్ రిక్రూ టిమెం ట్ ట్రైనింగ్, వృత్తి విద్యా నైపుణ్యానికి సంబంధించి ప్రత్యేక శిక్షణ అందించ డం ద్వారా ఈ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఇంటర్వ్యూ స్కిల్స్ కమ్యు నికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కర్షన్ లాంటి అనేక అంశాలపై నిష్ణాతులైన శిక్షకు లచే శిక్షణ ఇప్పించడం వల్ల ఉద్యోగాలు సాధించడంలో విద్యా ర్థులకు సులబ ంగా అయిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీధర్ మాట్లాడు తూ.. ఫార్మా డి విద్యార్థుల కొర కు నిర్వహించబడిన ఈ ప్రాంగ ణ నియామకాలలో గ్రూప్ డి స్క ర్షన్, హెచ్‌ఆర్. ఇంటర్వ్యూ య అనంతరం 12 మంది విద్యార్థు లను మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ గా ఎంపిక అయినందుకు ప్రశం సించారు. వారి వార్షిక ఆదా య ం 3.0 -3.5 లక్షలు ఉంటు ందని తెలిపారు. కార్యక్రమంలో మేనే జ్‌మెంట్ రిప్రజెంటేటివ్ శ్రీకాం త్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, ఫార్మసీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులతో కళాశాల సిబ్బంది

సైబర్ అలర్ట్.. అనంతపురం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త

మీ వ్యక్తిగత సమాచారంతో పాటు మీ వేలి ముద్ర లను తరచుగా సమాచారం నిమిత్తం ఎవరికైనా ఇస్తు ంటారా.. అయితే మీ ఖాతా ఖాళీ అ య్యే అవకాశం ఉంది జాగ్రత్త ఎందుకంటే ఈ మధ్య కాలంలో సైబర్ నేర గాళ్లు వేలి ముద్రలను ఆధారంగా చేసుకుని ఖాతా లను ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా మోసంలో మొద టగా సైబర్ నేరగాళ్లు మీ వ్యక్తిగత వివరాలను అనగా ఆధార్‌కార్డు వివరాలు, మీ బ్యాంకు ఖాతా వివరా లు, మీ వేలి ముద్రలను వివిధ మార్గాల ద్వారా సేకరిస్తారు. ఆ విధంగా సేకరి ంచిన మీ యొక్క ఖాతా, వేలి ముద్రల వివరాలను ఉపయోగించి మీ యొక్క ఖాతా నుంచి డబ్బు లను డ్రా చేసుకుంటారని ఇలా చేసే పద్ధతినే ఎఇపిఎస్ (ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్) అని అంటారని ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటనలో ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ విధంగా ఎవరి కైనా జరిగితే వెంటనే సైబర్ క్రైంలోగాని 1930కు ఫిర్యాదు చేయాలని అందులో ఎస్పీ సూచించారు.

ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అచ్చెన్నాయుడుకి ఘన స్వాగతం పలికిన దండు శ్రీనివాసులు

శింగనమల,

మార్చి 10 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశానికి జిల్లాకు వచ్చిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయు డుని నియోజకవర్గం లోని కల్లూరు వద్ద టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీజడ్పిటిసి రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివా సులు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి ఘన స్వా గతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుకి స్వాగతం పలుకుతున్న దండు శ్రీనివాసులు

విద్యార్థులు తమ హక్కుల కసం ఉద్యమించాలి

- బిసి విద్యార్థి ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నికలో సాకే నరేష్

అనంతపురం కల్చరల్, మార్చి 10 ప్రభాతవార్త

బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సాకే నరేష్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ప్రభుత్వం తీసుకుంటున్న బిసి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు బిసిఆర్ పిఎస్ సంస్థాగత బలోపేతానికి కమిటీలు, సభ్యత్వం చేయాలని పలు తర్మానాలు చేయడం జరిగింది. అనంతరం బిసిఆర్‌పిఎస్ అనుబంధ విద్యార్థి సంస్థ బిసివిఎఫ్ అనంతపురం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడుగా భార్గవ్, విద్యార్థినీల కన్వీనర్‌గా మనోహరి, కో కన్వీనర్‌లుగా కల్పన, శశివర్ణ, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాష్, ట్రెజరర్‌గా మనోజ్, ఉపాధ్యక్షులుగా కార్తిక్, మురళీ, కార్యవర్గ సభ్యులుగా 26 మందిని నియ మించి నియామక పత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా సాకే నరేష్ మాట్లాడుతూ.. నూతన కమిటీకి పలు సూచనలు అభినం దనలు తెలియజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఉంచి మాకు బాధ్యత లు ఇచ్చిన సాకే నరేష్‌కి ధన్య వాదాలు తెలియజేశారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.

నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఉచిత విద్యకు ప్రైవేట్ పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

విద్యా హక్కు చట్టం-2009, ఉచిత నిర్బంధ విద్య బాలల హక్కు నియమావళి 2010, సెక్షన్ 18 రూల్ 14 ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో విద్యార్థులకు ప్రవేశము కల్పించడానికి, జిలా లోని ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ప్రైవేట్ అన్-ఎయిడెడ్ (ఐబి/ఐ సిఎస్‌ఈ/సిబిఎస్ఇ/స్టేట్ సిలబస్ అమలు చేస్తున్న) పాఠశాలల యాజమా న్యాలు సిఎస్‌ఈ పోర్టల్‌లో ఈ నెల 16లోగా వద శాతం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం శుక్రవారంలో ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ప్రైవేట్ పాఠశాలల గుర్తింపురద్దు చేస్తామన్నారు. జిల్లాలోని డివైఈఓలు, ఎంఈఓలు వారి పరిధిలోని అన్ని పాఠశాలలు పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకునే విధంగా పర్యవేక్షించాలన్నారు. వంద శాతం పాఠశాలలు నమోదు కాకపోతే సంబంధిత పర్యవేక్షణ, తనిఖీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

సోషల్ వేల్ఫేర్ ఆఫీస్ పర్యవేక్షకులు బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వేల్ఫేర్ ఆఫీసు పర్యవేక్ష కులుగా రవికాంత్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీక రించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న పర్యవేక్షకులు అన్వ ర్ భాష ఎస్‌జిపిసికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కాలసముద్రం రెసిడెన్షియల్ స్కూల్‌లో పనిచేస్తున్న రవి కాంత్‌ను బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉన్నతా ధికారిని మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయం ఉద్యోగులు, పలువురు ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన పర్య వేక్షకులు గతంలో ఈ జిల్లా కార్యాలయంలో జూనియర్, సీనియర్ అసిస్టెం ట్‌గా దాదాపు 23 సంవత్సరాలు విధులు నిర్వర్తి ంచారు. ఈయనకు రెండేళ్లు సర్వీసు మాత్రమే వుంది.

రవికాంత్

పట్టభద్రుల ఎమ్మెల్సీగా నగరూరు రాఘవేంద్రను గెలిపిద్దాం

- నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జ్ రవిరాజ్

.శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రు ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపి బలపర్చిన నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపిద్దామని, నియోజ కవర్గ బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ రవిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మం డల పరిధిలోని చిన్న జలాలపురం, వెస్ట్ నర్సాపురం, నాగల గుడ్డం, గురు గుంట్ల, లోలూరు గ్రామాల్లో పట్టభద్రు ల ఓటర్లను ప్రభుత్వ పాఠశాలల్లోనూ, గ్రామ సచివాలయాల్లో ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల కోకన్వీనర్ మిట్టారాజా, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కుంచెపు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి పుష్పరాజ్, మర్తాడు రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న బిజెపి నేతలు

వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డిని గెలిపించుకుందాం

జడ్పీటీసీ భాస్కర్

బుక్కరాయసముద్రం,

మార్చి 10 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల స్థా నం నుండి వైసీపీ ఎమ్మెల్సీ అభ్య ర్థిగా పోటీచేస్తున్న వెన్నపూస రవీం ద్రారెడ్డికి మొదట ప్రాదాన్యత ఓటు వేసి వేయి ంచి అత్యధిక మెజారిటీతో గెలిపిం చుకుందామని జడ్పిటీసీ నీలం భాస్కర్ అన్నారు. శుక్రవారం బుక్కరాయ స ముద్రం మండల పరిదిలోని నీలా రెడ పల్లి, కొర్రపాడు,రెడ్డిపల్లి గ్రామాల్లో జోరుగా ప్రచారం కార్యక్రమం నిర్వహి ంచారు.ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్య మంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమా లు జగనన్న అమలుచేశారని గుర్తుచేశారు. రాష్ట్రం మరింత అభివృ ద్ధిరగాల ంటే ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారె డ్డికి మొదట ప్రాదాన్యత ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సర్పంచు పార్వతి,వైస్ ఎంపిపి రామ్‌గోపాల్,జెవీసీ మండల కన్వీనర్ బయ పరెడ్డి, ముత్యాలుశీనా, పూల నారాయణ స్వామి,చంద్రమోహన్, పురు షోత్తం,కాల్వ నారాయణస్వామి,శ్రీనివాసురెడ్డి, డీలర్‌కుళ్ళాయప్ప,రోట రీపు రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిదులు

పర్యవేక్షణ పేరుతో విద్యా లక్ష్యాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే మూల్యంచెల్లించుకోక తప్పదు - యుటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్ యంలో జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రాలు చేపట్ట డం జరిగింది. ఈ కార్యక్రమంకు జిల్లా గౌరవ అధ్యక్షులు రమణయ్య అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలకు, పిల్లలకు రావాల్సిన సామాగ్రి అనగా పుస్తకాలు పూర్తి స్థాయిలో ఎప్పుడూ ఇచ్చారు..? బ్యాగ్ల నాణ్యత పరిస్థితి ఆరు నెలలకే చిరిగిపోయి ఉన్నాయి. బూట్లు కొలతలు తీసుకుని ఆన్‌లన్‌లో ఆర్జెంటుగా ఎక్కించి ఇచ్చేటప్పుడు సైజుల ప్రకారమే ఇవ్వకపోగా చాలీ చాలనివి ఇవ్వడం లాంటి లోపాలు స్పష్టంగా కనిపిస్తూ ఉంటే, ఉపాధ్యా యులపై కక్ష సాధింపు చేయడం ప్రభుత్వానికి తగదని, ఉపాధ్యాయుల మానసిక స్థైర్యాన్ని యుట ిఎఫ్ కల్పిస్తుందని తెలియజేశారు.

నిరసన తెలియజేస్తున్న దృశ్యం

ఆల్బెండజోల్ మాత్రాలు పంపిణీ చేయండి

గోడపత్రికలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్,

మార్చి 10, ప్రభాతవార్త

చిన్నారుల్లో తరచుగా సంభవించే రక్తహీనత నిర్మూలన కొరకు ఆల్బెండ జోల్ మాత్రాలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కలెక్టర్ క్యా ంపు కార్యాలయం నందు జిల్లా ఎ ైద్య ఆరోగ్యశాఖ అధికారి వీరబ్బాయి, జిల్లా వ్యాది నిరోధకటీకాల అధికారి డాక్టర్ యుగ ంధర్, రాష్ట్రీయ బాలా స్వాత్య కార్యక్రమధికారి డాక్టర్ జీ.నా రాయన స్వామి, వి.సుజాత, డీపీయంఓ డాక్టర్ చెన్నకేశవులు, డీసీహెచ్‌యస్ డాక్టర్ క్రిష్ణవేణి, జిల్లా పరిషత్ సీఇఓ బాస్కర్‌రెడ్డి, డీఇఓ సాయిరాం, ఐసీడీ యస్ పీడి శ్రీదేవ

04ATP10_04ATP10.qxd 10-03-2023 PM 11:15 Page 1

ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి వితరణ - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

ఆదివారం ఉదయం జెఎన్‌టి యు లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్ర ంలో ఎమ్మెల్సీ ఎన్నికల సామా గ్రి వితరణ కార్యక్రమం చేప డుతా మని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొ న్నారు. శుక్రవారం సాయం త్రం వర్సిటీలో ఎమ్మెల్సీ ఎన్నికల సా మాగ్రి వితరణ, కౌంటింగ్ కోసం చేప డుతున్న ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి విత రణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వారీగా కౌంటర్ల ఏర్పాటు, సిబ్బందికి భోజన వసతి, రవాణా, వర్సిటీ ఆవరణంలో పార్కింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.

అనంతరం స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ రూములను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూములను నలు వైపుల నుంచి నిరం తరం గమని ంచే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్, జిల్లా పర్యటక అధికారి నాగేశ్వరరెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ ప్రసాద్‌రెడ్డి, ఆర్టిఓ సురేష్ నాయుడు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మీ అమూల్యమైన ఓటుతో వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

- ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, మార్చి 10 ప్రభాతవార్త

వైసిపి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థులను మీ అమూల్య మైన మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిం చాలని శుక్రవారం పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారా యణ గోరం ట్ల మండలంలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. 13న జరుగు పట్ట భద్రులు, ఉపా ధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభు త్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి, సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రచారాన్ని నిర్వహిస్తూ పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డిలకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి పశ్చిమ రాయలసీమ అభివృద్ధికి బాట వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, సెంట్ర ల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంక ర్‌రెడ్డి, ఎంపిపి ప్రమీల మూర్తి, మాజీ ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బా రెడ్డి, పట్టణ కన్వీనర్ ధనుం జయరెడ్డి, సర్పంచు సరోజా నాగేనా యక్, ఉపసర్పంచు రాజారెడ్డి, చిట్టా తులసికు మార్, మండల సచివాలయం కనీ వ్వనర్ రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

సమాజ సేవకుడికి అరుదైన గుర్తింపు

- అంతర్జాతీయ మానవహక్కుల సంక్షేమ సంఘం ఏపీ చైర్మెన్‌గా మండలవాసి డుంగావత్ రమేష్‌నాయక్ - సర్వత్ర హర్షం

నల్లమాడ, మార్చి 10 ప్రభాతవార్త,

సమాజ సేవకుడు యువ పారిశ్రామికవేత్త మండలంలోని అరవాండ్లపల్లికి చెందిన డుంగావత్ రమేష్‌నాయక్‌కు అరుదైన గుర్తింపు దక్కింది. అంతర్జాతీయ మానవహక్కుల సంక్షేమసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మెన్‌గా ఆయన ఎంపికైయ్యారు. ఈ మేరకు డిసెంబర్ 31న సంఘం డైరెక్టర్లు తీర్మా ణం చేయగా ఈ ఏడాది జనవరి 1న తనను అంతర్జాతీయ మానవహక్కుల సంక్షేమసంఘం ఏపీ చైర్మెన్‌గా నియమిస్తూ నియామక పత్రం అందజేసినట్లు రమేష్‌నాయక్ శుక్రవారం తెలియజేశారు. హైదరాబాదులో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఆ కంపెనీ డైరెక్టర్‌గా ఉంటూ యువ పారిశ్రామికవేత్తగా రమేష్‌నాయక్ ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలా చోట్ల గుడులు, దేవాలయాల నిర్మాణానికి రమేష్‌నాయక్ తన వంతు ఆర్థికసాయం అందజేస్తూ వచ్చారు. అలాగే రమేష్ యువసేవ పేరుతో అనారోగ్యపీడు తులు,ఇబ్బందుల్లో ఉన్నవారు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులు కొనసాగించలేని పేదవిద్యార్థులను గుర్తించి వారికి ఆర్థికసాయం అందిస్తూ చేయూతనిస్తున్నారు. గతంలో నల్లమాడ ఉన్నత పాఠశాల ఆవర ణలో స్థానిక పోలీసుల సహకారంతో ద్విచక్ర వాహనదారుల సమావేశం నిర్వహించి నల్ల మాడ, ఓడిసీ తదితర మండలాల ద్విచక్ర వాహ న దారులకు హెల్మెట్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. అనారోగ్యంతో అసు పత్రుల్లో ఉంటూ రక్తం అవసరమయ్యే వారిక రమేష్ యువసేన సభ్యులు రక్తదానం చేస్తూ ప్రాణ దాతలవుతు న్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంక్షేమసంఘం ఏపీ చైర్మెన్‌గా తన ఎంపికకు కృషి చేసిన వారికి రమేష్ నాయక్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తన కర్తవ్యాన్ని అంకిత భావంతో నిర్వహిస్తూ రా ష్ట్రంలో మానవహక్కుల పరి రక్షణకు శక్తివంచన లేకుండ కృషిచేస్తానని రమేష్‌నాయక్ అన్నారు. అంత ర్జాతీయ మానవప క్కుల సంక్షేమ సంఘం ఏపీ చైర్మెన్‌గా రమేష్‌నా యక్ నియామకంపై పలువురు హర్షం వ్యక్తంచేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

డుంగావత్ రమేష్‌నాయక్

ఆర్టిసి కార్మికులు వైసీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేద్దాం

ముఖ్య నేతతో కలిసి ప్రచారం నిర్వహించిన రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

అనంతపురం సిటీ, మార్చి 10 ప్రభాతవార్త

ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులకు అండగా నిలిచిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా నిలుద్దామని ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ ఉద్యోగులకు సూచించారు. ఆర్టిసి రీజనల్ కార్యాలయంలో శుక్రవారం రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ట్రేడ్ యూ నియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, మహిళా విభాగం నగరా ధ్యక్షురాలు కృష్ణవేణి, కార్పోరేటర్లు కమల్ భూషణ్, జయలలితలతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యా య ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మీతోపాటు మీ కుటుంబీకులు మొదటి ప్రాధాన్యత ఓటువేసి వైసీపీ అభ్యర్థుల గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యనేతలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

ఉద్యోగులను ఉపాధ్యాయలను వేదిస్తున్న వైసిపి ప్రభుత్వం

- సిపిఐ, సీపీఎం జిల్లా నేతలు జాఫర్, రాంభూపాల్

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని నమ్మబలికి ఉద్యోగుల ఓట్లు దండ వేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రె డ్డి నాలుగేళ్లు గడుస్తున్నా ఆ మాటే మాట్లాడటం లేదని సీపీఐ జిల్లా కార్య దర్శి జాఫర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందించి, సిపిఎస్ రద్దుపై సీఎం జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమా ండ్ చేస్తూ సిపిఐ, సీపీఎం రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మ ఏరకు జిల్లా కేంద్రంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నిర సనకు దిగారు. సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నగర కార్యదర్శి రామిరెడ్డి అధ్యక్షతన టవర్‌క్లాక్ సర్కిల్ వద్దనున జాతిపిత మహా త్మా గాంధీ విగ్రహం ఎదుట నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో జాఫర్ మాట్లాడు తూ.. రాష్ట్ర ఉద్యోగుల టిఎ, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు అందించాలని, అపరిస్కృతంగా ఉన్న వారి సమ స్యలను వెంటనే పరిష్కరి ంచా లని డిమాండ్ చేశారు. వైసిపి అధి కారంలోకి వచ్చిన వెంటనే వారం వారం సీపిఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన 2019 ఎన్ని కల లోపు ఉద్యోగులకు హామీ ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పా రని మడమ తిప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, లింగమయ్య, రమణ, రాజేష్‌గౌడ్, సంతోష్‌కుమార్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు, సిపిఐ నాయకులు అల్లిపీర, మల్లికార్జున, ప్రభాకర్, కృష్ణడు, మునాఫ్, రాజు, మాధవ సిపిఎం నాయ కులు నల్లప్ప, నాయుడు, చంద్రశేఖర్, వెంకటనారాయణ, గోపాల్, ప్రకాష్ ఆయా పార్టీల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఐ, సిపిఎం నాయకులు

రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందే - టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 10 ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లాలంటే నారా చంద్రబాబు నా యుడుని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని, టిడిపి నియో జకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆ పార్టీ శ్రేణు లకు పిలుపు నిచ్చారు. శుక్రవారం పశ్చిమ రాయ లసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశానికి జిల్లాకు వచ్చిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజెరపు అచ్చె న్నాయుడుని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమా వేశంలో ఆమె మాట్లాడుతూ.. నాలుగు సంవత్స రాలుగా రాష్ట్రంలో కొనసాగు తున్న వైసీపీ ప్రభుత్వ పాలన చూ శామని, అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని అంధ కారంలోకి నెట్టారన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు, మహిళలకు, రైతులకు ప్రజలందరికీ న్యాయం జరిగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపిద్దామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చింతంబర దొర, చిదా నంద నాయుడు, చిన్న జలాలపురం సుధాకర్, మట్ల గొంది అనిల్, శివపురం ఎరి స్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుకు స్వాగతం పలుకుతున్న బండారు శ్రావణిశ్రీ

సమీక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న బండారు శ్రావణిశ్రీ

సాఫ్ట్‌బాల్ విజేత కీర్తనను అభినందించిన ఎమ్మెల్యే

కదిరి, మార్చి 10 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని ఇటీవల తమిళనాడులో నిర్వహించిన సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీల్లో పాల్గొని రన్నరప్‌గా నిలిచింది. కాగా ఈ విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, సాఫ్ట్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చిన కీర్తతను అభినందించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఎంతో దోహద పడుతాయన్నారు. సాఫ్ట్‌బాల్‌లో ఇంకా బాగా ఎదిగా కదిరి పేరు నిలబెట్టాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. అలాగే క్రీడల్లో మంచి శిక్షణ అందిస్తున్న పిఈటి దానమయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ విజేతను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ఎన్నికల కోసం ఉద్యోగులను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వం

- విభేధాలు వీడి పార్టీ కోసం పని చేయండి - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు

పుట్టపర్తిటౌన్, మార్చి 10, ప్రభాతవార్త

జరగబోయే పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు మాయమాటలు చెబుతోందని, ఉద్యోగులకు ఈ నెలాఖరు నాటికి 3 వేల కోట్లు ఇస్తామని మోసం చేయడానికి సిద్ధమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం సత్యసా యి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని బ్రాహ్మణపల్లిలో ఆ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో అచ్చంనాయుడు మాట్లా డుతూ, గత నాలుగు సంవత్సరాల కాలంలో ఉద్యోగులకు ఇవ్వాలి సిన బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ వచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వారి ఓట్ల కోసం ఎన్నికల అనంతరం మూడు వేల కోట్ల బకాయిలు ఇస్తామని ప్రకటన చేస్తోందని, ఉద్యోగులను మోసగించడానికి ఈ ప్రకటన చేశారన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఉద్యోగులకు నరకం చూపించారని, ఉపాధ్యాయులపై పోలీసులు కేసులు పెట్టి వారికి నరకం చూపించారన్నారు. చివరికి ఉపాధా యులతో మద్యం అమ్మకాలు చేయించారన్నారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయా త్రలో 2.75 లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతకు హామీ ఇచ్చి వారిని నిలు వునా ముంచారన్నారు. 2019 నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్క ఎన్నికైనా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిందా? అని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో దొంగ ఓట్లు, రిగ్గింగులతో అధికారంలోకి వచ్చా రని, ఎమ్మెల్సీ ఎన్నికలలో సైతం దొంగ ఓట్లతో గెలవ డానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రాని కి ఒక్కపరిశ్రమ కూడా రాలేదని, దొంగలను చూసి రావడానికి పారిశ్రామిక వేత్తలు భయపడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నిరం గాల్లో చివరి స్థానంలో ఉండగా, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల సరఫరాలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న అమర్‌రాజా కంపెనీపై తప్పుడు కేసులు పెట్టడంతో ఆ కంపెనీ తెలంగాణకు వెళ్ళిపోయిందన్నారు. దేశరాజధాని ఢిల్లీలో 100 కోట్ల మద్యం కుంభకోణం జరిగితే ఇప్పటికే చాలా మందిని అరెస్ట్ చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో వేల కోట్ల విలువైన అక్రమ మద్యం అమ్మకాలు జరిగినా వారిపై ఎలాంటి చర్యలు లేవన్నారు. గత నాలుగేళ్ళలో ముఖ్యమంత్రి జగోన్మహన్ రెడ్డి ప్రజల నుండి 1.50 లక్షల కోట్లు పన్నుల రూపంలో ప్రజల రక్తం తాగాడన్నారు. అనంతపురం జిల్లాలో అధికార పార్టీ నాయకులు, అధికారులను అడ్డం పెట్టుకొని కర్ణాటక నుండి అక్రమంగా డీజల్ సరఫర చేస్తూ అమ్మకాలు చేస్తున్నారన్నారు. గత నాలుగేళ్ళకాలంలో ముఖ్యమంత్రి 10 లక్షల కోట్లు అప్పులు చేశారని, దోచుకున్న డబ్బులను ఇడుపుల పాయలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నేల మాలిగలో దాచారన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం కోడికత్తి డ్రామా ఆడారిని, చివరికి పులివెందులలో సొంత చిన్నాన్నను చంపించా రన్నారు. వివేకానంద రెడ్డిని చంద్రబాబు నాయుడు చంపి ంచారని,ప్రచారం చేసి సిబిఐ విచారణ వేయమన్నాడని, జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత సిబిఐ విచారణ అవసరం లేదని పేర్కొన్నారన్నారు. త్వరలోనే ఎంపి అవినాష్ రెడ్డి జైలుకు వెళతాడని భావించికేసు తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం న్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీ 150 స్థానాలలో విజయం సాధిస్తుందని అచ్చంనాయుడు పేర్కొన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలకు అండగా ఉండి న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారికి ఆరు నెలల్లోపు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రథమ ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ బలపరచిన భూమిరెడ్డి గోపాల్ రెడ్డికి రెండవ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ అభ్యర్థికి వేయాలన్నారు. అంతకుమునుపు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ, ఓటర్ నమోదు నుండి నేటి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేశారని, ఇంతకు మునుపు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చెల్లని ఓట్లు అధికంగా వచ్చాయని, చెల్లని ఓట్లతో గత ఎన్నికల్లో నష్టపోయామని, ఈ ఎన్నికలలో అలాంటి తప్పులు జరగకుండా చూసుకో వాలన్నారు. ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీమంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్పతో పాటు మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అత్తర్ చాంద్‌బాషా, ఈరన్న, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి సవితమ్మ, మాజీ అహుడా చైర్మన్ అంబిక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చన్నాయుడు

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీర రవీంద్ర

గవర్నర్‌ను కలిసిన విసి రామకృష్ణరెడ్డి

గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న అనంతపురం ఎస్కేయూ విసి

ఎస్కేయూ, మార్చి 10 ప్రభాతవార్త

శ్రీ కృష్ణ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.రామకృష్ణారెడ్డ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కులపతి అబ్దుల్ నజీర్‌ని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకృష్ణ విశ్వవిద్యాలయ ంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిజేశారు.

ఆధార్‌అనుసంధానంతో అసంక్రమిత వ్యాధులపై ఖచ్చితమై సమాచారం

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 10,ప్రభాతవార్త ప్రతినిధి:

అసంక్రమిత వ్యాధుల సర్వేలో వ్యాధుల వివరాలను ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఖచ్చితమైన సమాచారం ఉంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో అమరావతి నుండి సుస్థిర అబివృద్ధి లక్ష్యాలువిద్యా, వైద్య ఆరోగ్య, మహిళా శిశుసంక్షేమ శాఖల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించగా, స్థానిక కలెక్టరేట్ నుండి స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాకలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఎబి కార్డు మరియు ఫ్యామిలీ డాక్టర్ విధానం సందర్శన, బిపి డయాబెటీస్ గుర్తించి వారికి ఫాలోఅప్ మందులు, వైద్యసేవలుఅ ందించేలా ఉండాలన్నారు. హెచ్3ఎన్2 వైరస్ లాంటి వాటిని సమర్థవంత ంగా ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి పెంపొందేలా ఫ్యామిలీ డాక్టర్‌పరీక్షల నిర్వహణ మరియు చికిత్సలు చేపట్టాలనారు. హైరిస్క్ గర్భవతులకు వారం రోజుల ముందుగానే ప్రసవం సమయం అంచనావేసి ఆసుపత్రుల్లో సుఖప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోషన్ ప్లస్ అందించడం, మధ్యస్థ, తీవ్ర అనీమియా నుండి గర్భిణీలు, 19 సంవత్సరాలలోపు పిల్లలు బయట పడవచ్చన్నారు. జాతీయనులిపురుగుల నిర్మూలన 2023 మొదటి విడత కార్యక్రమాన్ని ఈ నెల 14న చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఎండాలకాలంలో ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి 03 గంటలలోపు అవసరం ఉంటే మాత్రమే బయటకు రావాలని, హెచ్3ఎన్2 ఇన్ఫ్లు ఎంజాకు వైరస్‌కు మందులు అందుబాటులో ఉండాలన్నారు. శనివారం నుండి వారం రోజుల పాటు ఫీవర్ సర్వే గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో వైద్యశాఖ ఆదేశాల మేరకు చేపట్టాలనారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కృష్ణారెడ్డి, తిప్పేంద్రనాయక్, డిఇఓ మీనాక్షి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరూ బాగా చదువుకోండి

- నైట్ విజన్‌లో విద్యార్థులకు డీఈఓ సూచన

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

నైట్ విజన్ కార్యక్ర మంలో భా గంగా అనంతపురం జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.సాయి రాం శుక్రవారం రాత్రి అనంత పురం రూరల్ మండలం క్కలపల్లి కాలనీ పంచాయితీలోని నందమూరి నగర్‌లో నైట్ విజన్ కార్యక్రమం నిర్వ హించారు. పదవ తరగతి విద్యార్థులు ఇంటి దగ్గర ఈ విధంగా చదువు తున్నారని ఆరా తీశారు. వారి వర్క్, నోటు బుక్కులను పరిశీలించారు. అలాగే 8వ తరగతి విద్యార్థులతో అకాడమిక్ అంశాలను చర్చించడం జరిగిం ది. బైజూస్ యాప్ వినియోగాన్ని పరిశీలించడం జరిగింది. అలాగే ఆ ప్రాంతంలోని డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులతో, స్థానికులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హరికృష్ణ, డిసీఈబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, ఏపిఓ మారుతి, హెచ్ఎం సుధాకర్‌బాబు, సిఆర్పి శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

నైట్ విజన్ నిర్వహిస్తున్న డీఈఓ

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేదెవరు

(మొదటి పేజీ తరువాయి) సంఘాలు, పండిట్లు, మద్దతు ఇస్తున్నారని తన గెలుపుకు దోకా లేదని ఒంటేరు అంచనా వేస్తున్నట్లు సమాచారం.

పిడిఎఫ్ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డి : గత శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కత్తి నరసింహారెడ్డి ఈ ఎన్నికల్లో కూడా పిడిఎఫ్ అభ్యర్థిగానే బరిలో దిగారు. ఉద్యమ నాయకునిగా పేరున్న కత్తి నరసింహారెడ్డి ప్రధాన అభ్యర్థులతో గట్టిగా తలబడుతున్నారు. ఎస్‌టిఎఫ్, యుటిఎఫ్, మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోషియేషన్ లాంటి 12 సంఘాలకుపైగానే కత్తి నరసింహారెడ్డికి మద్దతు ఇస్తున్నాయి. ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మద్దతు కూడగట్టారు. సిపిఐ, సీపీఎం లాంటి వామపక్ష పార్టీలకు చెందిన సానుభూతి టీచర్లు కూడా పిడిఎఫ్ అభ్యర్థి విజయం కోసం శ్రమిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కత్తి నరసింహారెడ్డి కూడా గెలుపుపై ధీమాతో ఉన్నట్లు పిడిఎఫ